# అనుభవం...



## ప్రపంచం ఇప్పుడు అందంగా ఉంది!



కొన్ని నెలలక్రితంవరకూ ఏడేళ్ళ మొహమ్మద్ రెహాన్‌కు తన చుట్టూ ఉన్న ప్రపంచం ఎంత అందమయిందో తెలియదు. అతని మసకబారిన చూపు ఈ బాబు తనంతటతానే విషయాలను అన్వేషించడంలో ఉన్న ఆనందంనుంచి దూరం చేసింది. అతను తెలంగాణా మహబూబ్‌నగర్ జిల్లాలోని గౌరారం గ్రామంలోని ఒక పేద కుటుంబానికి చెందినవాడు. అతనికి, అతని కుటుంబానికి జీవితం అంత సులభంగా లేదు. ఒక శ్రేయోభిలాషి సలహాప్రకారం, కొత్తూరులో ఉన్న ఎల్విపిఇఐ ద్వితీయశ్రేణి కేంద్రానికి అతనిని తీసుకువెళ్ళారు. అక్కడ అతనికి జన్మసిద్ధ శుక్లం (పుట్టుకనుంచీ శుక్లం) ఉన్నదని నిర్ధారణ జరిగింది. పిల్లలకు శుక్లం తొలగించే శస్త్రచికిత్సకు అధిక నైపుణ్యం అవసరం, అనెస్తీషియా ఇచ్చి చేయవలసి ఉంటుంది. ద్వితీయశ్రేణి కేంద్రాలలో కూడా అత్యాధునిక నేత్ర సంరక్షణ అందుబాటులో ఉంచాలనే ఎల్విపిఇఐ నిరంతర కృషిలో భాగంగా, హైదరాబాద్ ప్రాంగణంనుంచి డా రమేష్ కేకున్నయ ఇటువంటి క్లిష్టమైన కేసులకు శస్త్రచికిత్స చేయడానికి క్రమానుగతంగా కొత్తూరు కేంద్రాన్ని సందర్శిస్తారు. తమ కొడుకు చికిత్సకు ఇంకెక్కడికి వెళ్ళవలసిన అవసరంలేదని తెలిసి మొహమ్మద్ తల్లిదండ్రులు చాలా ఉపశమనం పొందారు. డా కేకున్నయ శస్త్రచికిత్స చేసిన తరువాత బాబు చూపు క్రమంగా మెరుగవడం మొదలయింది. ఇప్పుడు బాబు స్కూలుకు సంతోషంగా వెళ్తున్నాడు. అతని స్నేహితులతో కలిసి ఆడుకుంటున్నాడు. బాలల దినోత్సవం సందర్భంగా, పిల్లలలో శుక్లం త్వరితంగా నిర్ధారించడం మరియు చికిత్సలపై అవగాహన పెంచడానికి అత్యంత మారుమూల గ్రామీణ ప్రాంతాలతోసహా ఎల్విపిఇఐ వ్యవస్థ అంతటా వారంపాటు కార్యక్రమాలు నిర్వహించారు.

'నా సోదరి 8 సంవత్సరాల పాపకు ఒక ఆటో యాక్సిడెంట్లో ఆమె కంటికి తీవ్రమైన గాయమయింది. కంటిపాప ఛేదంవలన ఆమె చూపుకూడా ప్రభావితం అయింది. మా అందరికీ అది చాలా భయాందోళనలు కలిగించింది. వాళ్ళు అనంతపురంలో ఉంటారు. నా సలహామేరకు వాళ్ళు హైదరాబాద్ వచ్చి, ఎల్విపిఇఐలో డా నందిని భోగ్రా మరియు డా ఉప్పల్ గాంధిని సంప్రదించారు. మాది చాలా పెద్ద కుటుంబం. అందులో ఎవరో ఒకరికి వైద్య సహాయం అవసరమవుతూ ఉంటుంది. అందుకని, నేను నగరంలో ఎన్నో ఆసుపత్రులను సందర్శించాను. కానీ, ఇటువంటి మంచి డాక్టర్లను ఎప్పుడూ కలవలేదు. వారు మీతో మాట్లాడి, మీ ప్రశ్నలన్నిటికీ సమాధానం చెప్పే పద్ధతి మిమ్మల్ని సేద తీరుస్తుంది. ఇప్పుడు పాప చూపు మామూలుగా ఉన్నది. ఒకప్పుడు తనకు కనురెప్ప ఛేదం అయిందని ఎవరూ అనుకోరు.'

కె సాగర్, హైదరాబాద్

పాపకు ఆమె ముఖ సౌందర్యం మెరుగుపరచడానికి గాయపు మచ్చ నిర్వహణతోసహా కనురెప్ప బాగుచేసి శస్త్రచికిత్స చేసారు. అదనంగా, ఆమెకు మెల్లకన్ను శస్త్రచికిత్స కూడా చేయబడింది. ఇది ఆమె ద్వంద్వ దృష్టినికూడా బాగుచేసింది.

మాకు మద్దతునివ్వండి

Program Expenses
Administrative Expenses

మీ విరాళం ప్రతి 100లో 95 పేదలకు సేవలనందించడానికి నేరుగా ఉపయోగించబడుతుంది.